క్లుప్తంగా

గ్రంథాలయం పునఃప్రారంభం



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లో గ్రామీణ గ్రంథాయలయాన్ని గ్రామ ప్రత్యేక అధికారి, ఇరిగేషన్ ఏఈ సిద్ధార్థరెడ్డి మంగళవారం పునః ప్రారంభించారు. ఐదేళ్లుగా మూతపడిన గ్రామీణ గ్రంథాయాలన్ని పునఃప్రారంభించాలనే ఉద్దేశంతో దాతలు ముందుకు వచ్చి వివిధ పోటీ పరీక్షల పుస్తకాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి భరత్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో వేల్పూర్ పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి అంకం నరేశ్, పడకల్ మాజీ సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, వెల్మ శ్రీనివాస్, లోక పురుషోత్తం, అప్క సత్యం, బాలాగౌడ్, చందు, బొమ్మ శ్రీనివాస్, కుమార్, పోశెట్టి, కిరణ్, రుస్తుంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు హర్షణీయం



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని నడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో రవీందర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని జీపీ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నరేందర్‌రాజు, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ రజత్, అబ్బులు, డీలర్ రాజారాం, బిల్ కలెక్టర్లు రాము, సంతోష్, సిబ్బంది బాబా, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

పన్ను చెల్లించాలి



ఆర్మూర్‌టౌన్: పట్టణ ప్రజలు పన్ను చెల్లించాలని మున్సిపల్ మేనేజర్ హయూమ్ కోరా రు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న ఓ భవనం యజమాని పన్ను చెల్లించకపోవడంతో మున్సిపల్ కమిషనర్ రాజు ఆదేశాల మేరకు బుధవారం భవనాన్ని సీజ్ చేశారు. మూడు సంవత్సరాలకు సంబంధించి రూ.5,25,000 పన్ను చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. పన్ను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

నేడు బోధన్ బార్ అసోసియేషన్ ఎన్నికలు

బోధన్: పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో ఉన్న బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం బార్ ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఎన్నికల ప్రధాన అధికారి, సీనియర్ న్యాయవాది సీహెచ్ హన్మంత్‌రావు బుధవారం తెలిపారు. ఎన్నికల సహాయ అధికారిగా జి రవీందర్‌ను నియమించామని, ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. అధ్యక్ష పదవికి వీఆర్ దేశాయ్, ఈ పోశెట్టి, ప్రధాన కార్యదర్శి పదవికి ఎస్ఎస్ఆర్ కోటేశ్వర్‌రావు, నీరడి ఈశ్వర్ పోటీలో ఉన్నారని తెలిపారు. ఉపాధ్యక్ష, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి, గ్రంథాలయ కార్యదర్శి పదవుల ఎన్నిక ఏకగ్రీవమైందన్నారు. గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పోలింగ్, మధ్యాహ్నం 3గంటలకు ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.

కుట్టు మిషిన్ల పంపిణీ



డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ చైర్మన్ బార్ల భరత్ రాజిరెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సొసైటీ ద్వారా ఇప్పటి వరకు రైతులకు అందించిన సేవలను వివరించారు. యాసంగి వడ్ల కొనుగోలుపై చర్చించారు. అనంతరం సొసైటీ ద్వారా 21మంది మహిళా సభ్యులకు రుణంపై కుట్టు మిషిన్లు అందజేశారు. టైలరింగ్ ద్వారా మహిళలు ఉపాధిని పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని చైర్మన్ కోరారు. రైతులకు గిరిజాతి ఆవులను అందిస్తామన్నారు. వైస్ చైర్మన్ మోర్తాడ్ ముత్యం, బ్రాంచ్ మేనేజర్ రాధా, సంఘం డైరెక్టర్లు, కార్యదర్శి కృష్ణకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మాక్లూర్: మండలంలోని రాంచంద్రపల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. మాజీ సర్పంచ్ గుస్సం గంగారాంతోపాటు తాజా మాజీ ఉప సర్పంచ్ భూపతి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రె సాయన్న బుధవారం కాంగ్రెస్‌లో చేరగా, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గుత్ప మాజీ సర్పంచ్ గంట చిన్నయ్య, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు శశికుమార్, ప్రభాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్ల జాడెక్కడ?

- హరితహారం మొక్కల సంరక్షణ గాలికి
- ప్రైవేట్ వెంచర్లలో వాహనాల వినియోగం



కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులోని ఓ వెంచర్‌లో వదిలేసిన హరితహారం ట్యాంకర్

కార్పొరేషన్ రిపోర్ట్

నిజామాబాద్‌నాగారం: హరితహారంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణకు ఉపయోగించాల్సిన నీటి ట్యాంకర్లు ఎక్కడపడితే అక్కడ మూలనపడి తప్పుపడుతున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడమే దీనికి కారణమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్పొరేషన్ పరిధిలో ఆరు జోన్ కార్యాలయాలు ఉండగా, ఆయా జోన్ల పరిధిలో హరితహారం మొక్కల సంరక్షణ కోసం నీటి ట్యాంకర్లు ఉన్నాయి. అయితే, పలు జోన్లకు సంబంధించిన నీటి ట్యాంకర్లు ఎక్కడ ఉన్నాయి? అసలు కండీషన్‌లో ఉన్నాయా? అనేదానిపై స్పష్టత కరువైంది. కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులోని ఓ ప్రైవేట్ వెంచర్‌లో పట్టణ హరితహారం నీటి ట్యాంకర్‌ను అలాగే వదిలేశారు. కొన్ని నెలలుగా ట్యాంకర్ అక్కడే ఉన్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు. కార్పొరేషన్ ట్యాంకర్‌ను ప్రైవేట్ వెంచర్‌లో ఎందుకు వదిలేశారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ట్రాక్టర్ బాగానే పని చేసినప్పుడు ప్రైవేట్ వెంచర్లలో ఉపయోగించి వదిలేసి ఉంటారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇలా లెక్కలోనికి రాని ట్రాక్టర్లు చాలానే ఉన్నాయని కార్పొరేషన్ ఉద్యోగులు పేర్కొంటుండడం గమనార్హం.

పర్యవేక్షణ లేకనే..

హరితహారాన్ని ఇంజినీరింగ్ సెక్షన్ అధికారులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. పార్కుల్లో నాటిన మొక్కల సంరక్షణలో ఎలాంటి ఇబ్బందులు లేనప్పటికీ, బహిరంగ ప్రదేశాల్లో నాటిన మొక్కల సంరక్షణకు ఉపయోగించాల్సిన ట్యాంకర్లు మూలనపడి ఉండడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. చాలా చోట్ల ప్రైవేట్ వెంచర్లలో పనుల కోసం మున్సిపల్ నీటి ట్యాంకర్లను ఉపయోగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పలుచోట్ల లక్షల విలువ చేసే ట్యాంకర్లను నిర్లక్ష్యం వదిలేశారని అంటున్నారు.

పెంచిన టెట్ ఫీజును తగ్గించాలి



మాట్లాడుతున్న శివ

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)–2024 ఫీజును పెంచడం పేద నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం చేయడమేనని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు శివ పేర్కొన్నారు. తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెట్ నోటిఫికేషన్‌కు ఈనెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఈసారి టెట్ దరఖాస్తు ఫీజు భారీగా పెంచడం వల్ల నిరుద్యోగులపై భారం పెరుగుతుందని విమర్శించారు. 2021లో టెట్ పరీక్ష ఫీజు రూ.200, 2022లో రూ.300, 2023లో రెండు పేపర్లకు కలిపి రూ.400లు ఉండేదన్నారు. ప్రస్తుతం 2024లో ఒక పేపర్‌కు రూ.వేయి, రెండు పేపర్లకు రూ.2వేలు పెంచడం దారుణమని ఆరోపించారు. ఒకేసారి ఇంతపెద్ద మొత్తంలో ఫీజు పెంచడం కారణంగా నిరుద్యోగ అభ్యర్థులకు ఇబ్బందులు పడుతారని పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నేడు విస్మరిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో వర్సిటీ కార్యదర్శి అమృత్, ఉపాధ్యక్షులు పావని, సింహాద్రి, తరుణ్ నాయకులు మహర్షి, రాము, సమీర్, మోహన్, బాల్‌రాజ్, హర్ష, అక్షయ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి



సిరికొండ: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ స్ఫూర్తితో యువకులు ఉద్యమించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకుడు పిట్ల రామకృష్ణ అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా మండలంలోని రావుట్లలో మంగళవారం రాత్రి కాగడాల ప్రదర్శన నిర్వహించారు. రమేశ్, దామోదర్, గోదావరి, అనీస్, సాయారెడ్డి, లింబాద్రి, రమేశ్, భూమేశ్, సాయిలు, రాజేందర్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

సజ్జ పంట పరిశీలన



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం కేంద్రంలో రైతులు సాగు చేస్తున్న సజ్జ పంటను మండల వ్యవసాయ శాఖ అధికారి హరికృష్ణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సజ్జలో పురుగు ఉధృతి అధికంగా ఉందన్నారు. పురుగు నివారణ కోసం ఎకరానికి 80 ఎంఎల్ క్లోరంత్రనిలిప్రోల్ మందును ఒక లీటరు నీటిలో లేదా ఇమమెక్టిన్ బెంజాయెట్, నోవానూరన్ 300 ఎంఎల్ లేదా క్లోరంత్రనిలిప్రోల్, సైలోత్రెన్ 100 ఎంఎల్ మందులను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఆయనవెంట రైతులు శ్రీనివాస్‌రెడ్డి, నడిశరం మల్లయ్య, బార్ల మల్లేశ్, ఏఈవో వసుదాం ఉన్నారు.

కరీంనగర్ డెయిరీకి అండగా నిలవాలి



సిరికొండ: కరీంనగర్ డెయిరీ అనేది ప్రైవేటు సంస్థ కాదని, లక్షలాది మంది పాడి రైతులు భాగస్వామ్యం కలిగిన సంస్థ అని డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కరీంనగర్ డెయిరీ ఫ్రాంచైజీని చైర్మన్ బుధవారం ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. డెయిరీ ద్వారా రైతుల నుంచి సేకరించిన పాలతో స్వచ్ఛమైన పాల ఉత్పత్తులను తయారు చేసి విక్రయించడం జరుగుతుందని తెలిపారు. డెయిరీ నిర్వహణ ద్వారా వచ్చిన లాభాలను రైతులకు బోనస్ రూపంలో చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి రసాయనాలను వినియోగించకుండా నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్న కరీంనగర్ డెయిరీ ఉత్పత్తులను వినియోగించి పాడి రైతులకు వెన్నుదన్నుగా నిలవాలని ఆయన సూచించారు. డెయిరీ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ విష్ణు, ఇంచార్జి సత్యనారాయణ, తీసేటి నరేశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 3న సెమినార్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఏప్రిల్ 3న నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో 'రాజ్యాంగానికి ప్రమాద గంటికలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నట్లు ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి కన్వీనర్ డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. సెమినార్‌కు ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్, అతిథులుగా పద్మజాషా, ఎండీ అబ్బాస్, నర్రా రామారావు తదితరులు హాజరవుతారని తెలిపారు. దేశంలో ప్రశ్నించే వారిపై, హక్కుల కోసం ఉద్యమిస్తున్న వారిపైన ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చేందుకు కుట్రలు సాగుతున్నాయని ప్రతి ఒక్కరూ దీనిని వ్యతిరేకించాలని అన్నారు. ప్రజలను చైతన్యం చేసే చర్యల్లో భాగంగా సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మల్లు స్వరాజ్యం ట్రస్ట్ కార్యదర్శి రామ్మోహన్‌రావు, షేక్ హుస్సేన్, ఈవిల్ నారాయణ, ప్రసాద్‌రావు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎకరానికి రూ.25వేల పరిహారం ఇవ్వాలి

బోధన్: అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల చొప్పున పరిహారం ఇవ్వాలని బోధన్ మండలం పెంటాకుర్దు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియ ర్ నాయకుడు శివసాయి పటేల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాలూర మండలంలోని కుమ్మన్‌పల్లి గ్రామ శివారులో రైతు రాంబాబుకు చెందిన మొక్కజొన్న పంట దెబ్బతినగా, బుధవారం పంటను శివసాయి పటేల్‌తోపాటు మాజీ సర్పంచులు పరిశీలించారు. గ్రామ పరిధిలో సుమారు వంద ఎకరాల వరకు పంటకు నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టంపై పారదర్శకంగా సర్వే చేసి రైతులకు పరిహారం అందించి ఆదుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పెంటాకుర్దు క్యాంప్, పెంటాకుర్దు, కుమ్మన్‌పల్లి గ్రామాల మాజీ సర్పంచులు సుదర్శన్ పటేల్, శ్రీనివాస్‌రావు, కొర్వా గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



ప్రమాదం జరిగితే బాధ్యులెవరు..

నగరంలోని ఖలీల్‌వాడిలో రెండు భారీ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. వాటి చుట్టూ కంచె వేయగా, కొబ్బరి బోండాల షాపువారు ఖాళీ బోండాలను సంచుల్లో నింపుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ కంచె లోపల, వెలుపల వేశారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు. ఆ పక్కనే ప్రైవేట్ ఆస్పత్రుల బోర్డులు ఏర్పాటు చేశారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం



మాట్లాడుతున్న చైర్మన్ రాములునాయక్

సిరికొండ: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని సొసైటీ చైర్మన్ రాములునాయక్ అన్నారు. మండలంలోని తూంపల్లి సొసైటీలో మహజన సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానకాలం సీజన్‌కు రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అనారోగ్యంతో ఏడాది కిందట మృతి చెందిన కీర్యానాయక్ స్థానంలో డైరెక్టర్‌ను ఎందుకు భర్తీ చేయడం లేదని కొండాపూర్‌కు చెందిన రైతులు పాలకవర్గాన్ని ప్రశ్నించారు. భర్తీకి సంబంధించిన ఏర్పాట్లను త్వరలోనే చేపడతామని చైర్మన్ తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ప్రారంభించారు. వైస్ చైర్మన్ అబ్బాస్, డైరెక్టర్లు లక్ష్మణ్, సుధ, రమేశ్, రూప్‌సింగ్, యశోద, పోమాలు, లక్ష్మి, సావిత్రి, సీఈవో దేవీలాల్, సిబ్బంది నరేశ్, మహిపాల్, ప్రవీణ్, మాజీ సర్పంచ్ దేవరాజు, శ్రీధర్, వినోద్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రాజాగౌడ్

డొంకేశ్వర్(ఆర్మూర్): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం డొంకేశ్వర్ మండల కేంద్రానికి వచ్చిన ఆయన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ర్యాంపు సౌకర్యాలు కచ్చితంగా ఉండాలన్నారు. ఓటర్లతో పాటు విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలకు రాలేని పరిస్థితుల్లో ఉన్న వృద్ధులు, వికలాంగులను గుర్తించాలని సూచించారు. బీఎల్వోలు ఈ అంశాలను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఆయనవెంట తహసీల్దార్ వెంకటరమణ, ఆర్ఐ రాజేశ్వర్, సర్వేయర్ కిషన్, పంచాయతీ కార్యదర్శి శేఖర్‌గౌడ్ ఉన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

బోధన్: గర్భిణులు, బాలింతలు పోషకారం తీసుకోవాలని ఐసీడీఎస్ పట్టణ సూపర్‌వైజర్ రాధిక రాథోడ్ సూచించారు. పోషణాపక్షం (పోషణ్ అభియాన్)లో భాగంగా బుధవారం పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, విక్టోరియా రాణి, శేషమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	67,900	వెండి (కిలో)	78,200
22 క్యారెట్స్	62,622	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	35	60	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	వామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80	– సుభాష్‌నగర్		

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఓం భీమ్ బుష్ (తెలుగు) - 1.45, 7.30, 10.30, ప్రేమలు (తెలుగు) - 4.30
స్క్రీన్-2	రజాకార్ (తెలుగు) - 10.25, 4.30 లైన్‌మన్ (తెలుగు) - 1.40, భీమా - 7.40, ప్రేమలు (తెలుగు) - 10.30
స్క్రీన్-3	రజాకార్ (తెలుగు) - 1.40, 7.40, 10.40, భీమా (తెలుగు) - 4.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఓం భీమ్ బుష్ (తెలుగు) - 3.50, 10.15, ప్రేమలు (తెలుగు) - 7.00, సైతాన్ (హిందీ) - 12.50
స్క్రీన్-2	కుంగ్ ఫూ పాండా (ఇంగ్లీష్) - 5.10, 7.30, ప్రేమలు (తెలుగు) - 1.30 సైతాన్ (హిందీ) - 9.50
స్క్రీన్-3	లైన్‌మన్ (తెలుగు) - 7.10, 10.00, యమధీర (తెలుగు) - 1.10, యోధ (హిందీ) - 4.10
స్క్రీన్ -4	గామి (తెలుగు) - 3.20 రజాకార్ (తెలుగు) - 12.05, 6.30, 9.45
దేవి	మగధీర - 11.15, ప్రేమలు (తెలుగు)
నటరాజ్	నువ్వు నేను (తెలుగు)
లలితామహల్	ఓం భీమ్ బుష్ (తెలుగు)
విజయ్	రజాకార్ (తెలుగు)

సంక్షిప్తం

ఔషధాల తయారీపై అవగాహన

నిజామాబాద్‌అర్బన్: నగరంలో గిరిరాజ్ కళాశాలలో రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో బధవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగాధిపతి బాలకృష్ణ ఔషధాల తయారీ పద్ధతులు, ఆవిష్కరణలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

డిచ్‌పల్లి: మండలంలోని గురుకుల పాఠశాల/కళాశాల సుద్దపల్లిలో 6, 7వ తరగతులకు ఖాళీగా ఉన్న బీసీ సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గోదావరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యాసంవత్సరంలో ఈ బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 21న బ్యాక్‌లాగ్ ఖాళీల ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు.

ప్రకృతి వనంలో గడ్డి తొలగింపు

డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ గ్రామ పల్లె ప్రకృతివనంలో బుధవారం నిశిత కామర్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ప్రకృతి వనంలోని మొక్కల మధ్య పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. మొక్కల చుట్టూ గుంతలను తవ్వి నీరందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజన్న, పంచాయతీ కార్యదర్శి వసంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

మాక్లూర్: మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ముల్లంగి(బి), గంగరమంద, గద్వాల్ క్యాంప్‌లలో బుధవారం పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. గ్రామాల వారీగా వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని, పశుపోషకులు పశువులకు టీకాలు వేయించాలని వైద్యులు కిరణ్‌దేశ్‌పాండే, ఉమా సహే ర్ తెలిపారు. పశువైద్యసిబ్బంది జైల్‌సింగ్, గంగాజమున, సుధీర్, అహ్మద్‌పాషా, శ్రీనివాస్, పుష్ప, వినీత, మహేశ్వరి, గంగాధర్, లక్ష్మి పాల్గొన్నారు.

పన్ను వసూలుకు స్పెషల్ డ్రైవ్

మాక్లూర్: ఇంటి పన్ను వసూలు కోసం మండలంలోని డీకంపల్లిలో బుధవారం డీఎల్‌పీవో శ్రీనివాస్ నేతృత్వంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇంటి పన్ను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని అధికారులు కోరారు. కార్యక్రమలో పంచాయతీ కార్యదర్శులు దినేశ్, చంద్రశేఖర్, రాకేశ్‌తో తదితరులు పాల్గొన్నా రు. గొట్టిముక్కల గ్రామంలో కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

నేడు బోధన్‌లో 5కే రన్..

బోధన్‌టౌన్(బోధన్): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిస్టమెటిక్ ఓటర్స్ అండ్ ఎడ్యుకేషన్, అండ్ ఎలక్టోరల్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలను మేరకు గురువారం బోధన్‌లో 5 కే రన్ నిర్వహించనున్నట్లు ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:30 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి రన్ ప్రారంభమై అంబేడ్కర్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రముఖులు, యువత, అధికారులు హాజరు కావాలని కోరారు.